News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :330 | ఖమ్మం | శనివారం జనవరి 10, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మోదీ - ట్రంప్ ఎనిమిది సార్లు మాట్లాడుకున్నారు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా మాట్లాడకపోవడమే వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి కారణమని అమెరికా వాణిజ్య మంత్రి హెూవార్డ్ లుట్నిక్ చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఇరుదేశాలకు సంబంధించి వివిధ అంశాల్లో గతేడాది ప్రధాని మోదీ, ట్రంప్ ఎనిమిది సార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. రష్యా చమురు

వివరాలు 2లో..

## హిమాచల్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం..

- బస్సు లోయలో పడి 14 మంది మృతి
- 52 మందికి గాయాలు



నహాన్: హిమాచల్‌ప్రదేశ్‌లోని సిర్‌మౌర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు బస్సు 500 అడుగుల లోతు లోయలో పడి 14 మంది మృత్యువాతపడ్డారు. మరో 52 మంది గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం..శుక్రవారం మధ్యాహ్నం శిమ్లా నుంచి కుప్వికి వెళ్తున్న బస్సు హరిపుర్‌ధర్ వద్ద అదుపుతప్పి

వివరాలు 2లో..



# వివాదాలొద్దు నీళ్లే కావాలి

### చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా: వివాదాలపై రేవంత్ రెడ్డి కీలక సూచన

- జల వివాదాలను మనమే పరిష్కరించుకుందామన్న రేవంత్ రెడ్డి
- రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించుకుందామని వ్యాఖ్య
- కోర్టుల్లో కాకుండా మన సమస్యలు మనమే పరిష్కరించుకుందామని స్పష్టీకరణ
- ఏపీ ఒక అడుగు వేస్తే, తెలంగాణ పది అడుగులు వేస్తుందన్న రేవంత్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. జల వివాదాలను పరస్పరం కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా పరిష్కరించుకుందామని అన్నారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా నీటి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.కోర్టుల ద్వారా కాకుండా మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ

వివరాలు 2లో..

## సముద్రంలోకి వృథాగా పోయే నీటి కోసం గొడవలెందుకు?

- మిగులు జలాల కోసం ఏపీ, తెలంగాణ మధ్య వివాదాలు వద్దన్న చంద్రబాబు
- పోలవరం పూర్తయితే రెండు రాష్ట్రాలకూ నీటి కొరత ఉండదని స్పష్టీకరణ
- తూర్పుగోదావరి జిల్లా రాయవరం గ్రామంలో చంద్రబాబు వ్యాఖ్యలు




సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని వాడుకునే విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదాలు ఎందుకని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. గోదావరి మిగులు జలాల వినియోగంపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అనవసరమైన గొడవలకు అర్థం లేదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా, రాయవరం గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ చేసిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరాలు, రాయలసీమ ఎత్తిపోతల పథకంపై జరుగుతున్న వివాదాలను ప్రస్తావిస్తూ.. "కొందరికి నీళ్లు కాదు, కేవలం వివాదాలే కావాలి" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని, వివాదాల వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదని ఆయన తేల్చిచెప్పారు. "ప్రతి ఏటా సముద్రంలోకి వృథాగా పోతున్న 300 టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రంలో కరవు అనే మాటే ఉండదు. పోలవరం పూర్తయితే ఈ ప్రాంతంలో నీటి సమస్యలు తీరతాయి. పోలవరం నుంచి విశాఖపట్నం, అక్కడి నుంచి వంశధార వరకు నీటిని తీసుకెళతాం. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే

వివరాలు 2లో..

## ఈ నెల 28 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు

- రెండు విడతలుగా ఏప్రిల్ 2 వరకు పార్లమెంటు సమావేశాలు కొనసాగింపు
- అరుదుగా ఆదివారం రోజున ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సభ ప్రారంభం
- షెడ్యూల్ వెల్లడించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



2026 సంవత్సరానికి సంబంధించిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. జనవరి 28 నుంచి ఈ సమావేశాలు జరగనున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈసారి కేంద్ర బడ్జెట్‌ను ఆదివారం రోజున ప్రవేశపెట్టే అవకాశం ఉండటం ఈ సమావేశాల ప్రత్యేకతగా నిలవనుంది. రెండు విడతలుగా సాగే ఈ సమావేశాలు ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి.

**రాష్ట్రపతి ఆమోదం.. అధికారిక ప్రకటన**

కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు, పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపరచడానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారని మంత్రి కిరణ్ రిజిజు తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. "2026 బడ్జెట్ సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13తో ముగుస్తాయి. అనంతరం మార్చి 9న సభ తిరిగి సమావేశమవుతుంది. అర్థవంతమైన చర్చలకు, ప్రజలు కేంద్రంగా

వివరాలు 2లో..

## భాజపా అంటే భ్రష్ట్ జనతా పార్టీ

### డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలపై రాహుల్ ధ్వజం



దిల్లీ: భాజపా పాలిత ప్రభుత్వాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భాజపాను 'భ్రష్ట్ జనతా పార్టీ'గా అభివర్ణించిన రాహుల్.. అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని దుయ్యబట్టారు. పేదలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "భాజపా పాలనలో పేదలు, నిస్సహాయులు,

వివరాలు 2లో..

## మాకు గ్రీన్‌లాండ్ కావాలి

### ట్రంప్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోండి

### ఐరోపా దేశాలకు స్పష్టం చేసిన జేడీ వాన్స్



వాషింగ్టన్: గ్రీన్‌లాండ్ కొనుగోలు, వెనెజువెలా కొత్త ప్రభుత్వం, ఇరాన్‌లో భారీ నిరసనలపై వైట్‌హౌస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రీన్‌లాండ్ విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాలని ఐరోపా దేశాల నేతలకు ఆయన సూచించారు. గ్రీన్‌లాండ్‌పై శత్రుదేశాలు

వివరాలు 2లో..



## ఉర్దూ యూనివర్సిటీ భూముల అంశం...

## ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం


- ఉర్దూ వర్సిటీ భూములకు సంబంధించి ప్రభుత్వం నోటీసులు
- నందినగర్‌లో విద్యార్థులతో సమావేశమైన కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోందని వ్యాఖ్య

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములకు సంబంధించి ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నందినగర్‌లో విద్యార్థులతో

వివరాలు 2లో..

## ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరా?

### పదే పదే సినిమా టికెట్ రేట్లు ఎందుకు పెంచుతున్నరు



- 'రాజాసాబ్' టిక్కెట్ ధరల పెంపు.. తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- టిక్కెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం కల్పించడాన్ని తప్పుబట్టిన హైకోర్టు
- తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు
- మంత్రి స్వయంగా టిక్కెట్ ధరలను పెంచబోమని ప్రకటించారని గుర్తు చేసిన హైకోర్టు

వివరాలు 2లో..

# ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరా?

సినిమా టిక్కెట్ ధరల పెంపుపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభాస్ నటించిన 'ది రాజాసాబ్' సినిమా టిక్కెట్ ధరలను పెంచుకునేందుకు అధికారులు అనుమతించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ధరల పెంపునకు అవకాశం కల్పిస్తూ తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. సినిమా టిక్కెట్ ధరలను పెంచబోమని సినిమాటోగ్రఫీ మంత్రి స్వయంగా ప్రకటన చేశారని గుర్తు చేసింది. అయినప్పటికీ ధరలు పెంచుకోవచ్చని మెమోలు ఎందుకు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా మీ ఆలోచన ఎందుకు మారడం లేదని హైకోర్టు నిలదీసింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా అని వ్యాఖ్యానించింది. 'ది రాజాసాబ్' సినిమా టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌లలో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌లలో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టిక్కెట్ ద్వారా వచ్చే లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 'రాజాసాబ్' టిక్కెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో విజయ్ గోపాల్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా టిక్కెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టుకు తెలిపారు. జిల్లాస్థాయి కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టిక్కెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

# మోదీ - ట్రంప్ ఎనిమిది సార్లు మాట్లాడుకున్నారు

- మొదటి పేజీ తరువాయి
కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అదనపు ఆంక్షలు విధించే బిల్లుపైనా అవగాహన ఉందని, పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది.

**కట్టుబడి ఉన్నాం..**

"అమెరికా వాణిజ్య మంత్రి వ్యాఖ్యలు చూశాం. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు గతేడాది ఫిబ్రవరి 13 నాటికే ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయి. అప్పటి నుంచి పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షాలు పలుమార్లు సంప్రదింపులు జరిపాయి. వీటి గురించి అమెరికా వాణిజ్య మంత్రి వ్యాఖ్యల్లో స్పష్టత లేదు. అనేకసార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చాం. ఇప్పటికీ దీనిపై ముందుకు వెళ్లేందుకు ఆసక్తిగా ఉన్నాం. గతేడాది ఎనిమిది సందర్భాల్లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఫోన్‌లో సంభాషించుకున్నారు" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

**ముందు మీ దేశంపై దృష్టి పెట్టండి: ట్రంప్ తీరుపై ఖమేనీ**

**మైనార్టీల్లో మరింత భయం..**

"బంగ్లాదేశ్‌లో మైనార్టీలు, వారి ఇళ్లు, వ్యాపారాలపై వరుస దాడులు జరుగుతున్నాయి. ఈ అంశాన్ని గతంలోనే ప్రస్తావించాం. వీటిని వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత లేదా రాజకీయ వివాదాలుగా కొట్టిపారేసే ప్రయత్నాలు చేస్తే నేరస్థులు మరింత రెచ్చిపోయేందుకు కారణమవుతాయి. మైనార్టీల్లో మరింత భయాన్ని, అభద్రతా భావాన్ని పెంచుతాయి" అని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది.

**ఇంధన భద్రతే ముఖ్యం..**

అమెరికా కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టనున్న 500 శాతం సుంకాల విధింపు బిల్లు గురించి అవగాహన ఉందని, ప్రస్తుత పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని భారత్ వెల్లడించింది. చమురు అంశంపై తమ వైఖరి అందరికీ తెలిసిందేనని పేర్కొంది. ప్రపంచ మార్కెట్ల పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తున్నట్లు తెలిపింది. భారతీయుల ఇంధన భద్రత కాపాడటం తమ బాధ్యత అని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

# ఈ నెల 28 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు

- మొదటి పేజీ తరువాయి
సాగే పాలనకు ఈ సమావేశాలు అత్యంత కీలకం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

**ఆదివారం బడ్జెట్.. ఒక అరుదైన ఘట్టం**

నివేదికల ప్రకారం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఫిబ్రవరి 1 ఆదివారం కావడం గమనార్హం. పార్లమెంట్ చరిత్రలో ఆదివారం రోజున బడ్జెట్ ప్రవేశపెట్టడం చాలా అరుదు. దీనికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఇక బడ్జెట్‌కు ముందు, దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరును సమీక్షించే ఆర్థిక సర్వేను జనవరి 29 లేదా 30న పార్లమెంట్ ఉభయ సభల ముందు ఉంచనున్నారు.

**రెండు విడతలుగా సమావేశాలు.. ఎందుకంటే?**

ఈ బడ్జెట్ సమావేశాలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి విడత జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతుంది. ఆ తర్వాత సభకు విరామం ఉంటుంది. ఈ విరామ సమయంలో వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన పార్లమెంటరీ స్థాయీ సంఘాలు బడ్జెట్ పద్దులు, వివిధ పథకాలకు కేటాయింపులపై లోతైన సమీక్ష జరుపుతాయి. అనంతరం మార్చి 9న రెండో విడత సమావేశాలు ప్రారంభమై ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి. ఈ దశలో స్థాయీ సంఘాల నివేదికలపై చర్చించి, తుది ఆమోదం తెలుపుతారు.

**కీలకంగా మారనున్న బడ్జెట్ సమావేశాలు**

సంప్రదాయం ప్రకారం, సమావేశాల మొదటి రోజైన జనవరి 28న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఈ ప్రసంగంలో ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికలను ఆమె వివరిస్తారు. ఆర్థిక వృద్ధి, ద్రవ్యలోటు నియంత్రణ, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన వంటి కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో ఈ సమావేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పన్నులు, ప్రభుత్వ వ్యయం, విధానపరమైన సంస్కరణలపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చలు జరిగే అవకాశం ఉంది. రాష్ట్రపతి ఆమోదంతో సమావేశాల నిర్వహణకు అధికారికంగా ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

# మాకు గ్రీన్‌లాండ్ కావాలి

- మొదటి పేజీ తరువాయి
ఆసక్తి చూపుతుండటం అమెరికాతో పాటు ప్రపంచ క్షిపణి రక్షణ వ్యవస్థకు ముప్పేనన్నారు. ఇకనైనా ఐరోపా దేశాలు తమ భద్రతను సీరియస్‌గా తీసుకోవాలని, లేదంటే అందుకోసం తాము ఏదైనా చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. అమెరికా జాతీయ ప్రయోజనాలకు గ్రీన్‌లాండ్ ద్వీపం చాలా ముఖ్యమైందని జేడీ వాన్స్ తెలిపారు. ఈ విషయాన్ని తెలిపేందుకు వచ్చే వారం గ్రీన్‌లాండ్, డెన్మార్క్ నేతలతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటీ అవుతారని ఆయన చెప్పారు.

**ఇరాన్ ప్రజలకు మా మద్దతు**

ఇరాన్‌లో శాంతియుతంగా నిరసనలు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరికి అమెరికా మద్దతు లభించి తీరుతుందని జేడీ వాన్స్ వెల్లడించారు. ప్రజల డిమాండ్లను ఇరాన్ పాలకులు వినాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఇరాన్ విషయంలో ఏం చేయాలి అనే దానిపై స్వయంగా ట్రంప్ మాట్లాడతారని తెలిపారు. తాము ప్రపంచవ్యాప్తంగా హక్కుల కోసం గళం విప్పే ప్రతి ఒక్కరి పక్షాన నిలబడతామని వాన్స్ చెప్పారు.

**వెనెజువెలా.. మా మాట వినాల్సిందే**

ట్రంప్ నిర్దేశం మేరకు తాను ప్రతిరోజు వెనెజువెలాలోని పరిస్థితులపై సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నట్లు వాన్స్ తెలిపారు. కొత్త ప్రభుత్వం తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేసేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

# భాజపా అంటే భ్రష్ట్ జనతా పార్టీ

- మొదటి పేజీ తరువాయి
కార్మికులు, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారి దృష్టిలో వీరంతా కేవలం గణాంకాలు మాత్రమే. అభివృద్ధి పేరుతో దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉత్తరాఖండ్ అంకితా భండారీ కేసులో భాజపాకు చెందిన ఏ ముఖ్య వ్యక్తిని రక్షిస్తున్నారు? అందరికీ సమన్యాయం ఎప్పుడు దక్కుతుంది? అలాగే ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ రేప్ కేసులోనూ నిందితులను కాపాడుతున్నారు. ఇండోర్‌లో కలుషిత నీరు తాగి మరణించడం.. గుజరాత్, హరియాణా, దిల్లీలో కలుషిత నీరు, గాలితో చనిపోయిన ఘటనలతో అందరిలోనూ వ్యాధుల భయం ఉంది' అని ఆవేదన వ్యక్తం చేశారు.

**బిలియనీర్ల కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం**

మోదీజీ కేవలం బిలియనీర్ల కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని దుయ్యబట్టారు. వారి కోసం నిబంధనలను మారుస్తూ ప్రజల జీవితాలను ఫణంగా పెడుతున్నారని విమర్శించారు. 'రాజస్థాన్‌లోని ఆరావళి పర్వతాల నుంచి మిగిలిన ప్రకృతి సంపద వరకు కోటీశ్వరుల కళ్లు పడిన ప్రాంతాల్లో నిబంధనలు మారిపోయాయి. దగ్గు మందు తాగి చిన్నారులు మరణించారు. ఆస్పత్రుల్లో ఎలుకలు కొరికి నవజాత శిశువులు చనిపోయారు. ఇన్ని జరిగినా భాజపా ప్రభుత్వం ప్రతిసారి ఒకటే చేస్తుంది. ఫొటోలకు ఫోజులు, ట్వీట్లు, సంతాపాలు, పరిహారాలు ఇచ్చి చేతులు దులిపేసుకోవడం" అని రాహుల్ ధ్వజమెత్తారు.

## సముద్రంలోకి వృథాగా పోయే నీటి కోసం గొడవలెందుకు?

- మొదటి పేజీ తరువాయి
తెలంగాణ కూడా మిగులు జలాలను వాడుకోవచ్చు" అని చంద్రబాబు వివరించారు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదికి తరలించి, అక్కడి నుంచి రాయలసీమకు నీరందించడం వల్లే ఆ ప్రాంతం హార్టికల్చర్ హబ్‌గా మారుతోందని గుర్తుచేశారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం..

- మొదటి పేజీ తరువాయి
లోయలో పడింది. దీన్ని గుర్తించిన స్థానికులు బస్సులో ఉన్న క్షతగాత్రులను బయటకు తీశారు. అనంతరం అక్కడికి చేరుకున్న సహాయక సిబ్బంది గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ రూ.2లక్షల పరిహారం ప్రకటించారు.

## వివాదాలొద్దు నీళ్లే కావాలి

- మొదటి పేజీ తరువాయి
కావాలా, నీళ్లు కావాలా అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లు కావాలని చెబుతానని, అదే సమయంలో వివాదాలు కావాలా, పరిష్కారం కావాలా అని అడిగితే పరిష్కారం కావాలని స్పష్టంగా చెబుతానని ఆయన అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదిక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నానని, కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని కోరారు. అలా అడ్డంకులు కలిగిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని, దీనివల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదాలు కోరుకోవడం లేదని, పరిష్కారం మాత్రమే కోరుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. తమకు కావలసింది రాజకీయ ప్రయోజనాలు కాదని, ప్రజల ప్రయోజనాలని అన్నారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ ఉండాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాల్సిందే అన్నారు. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని వ్యాఖ్యానించారు. జల వివాదాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ఒక్క అడుగు ముందుకు వేస్తే తాము 10 అడుగులు ముందుకు వేస్తామని ఆయన అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రమని అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు మన దేశానికి చెందిన వారే సీఈవోలుగా ఉన్నారని ఆయన తెలిపారు.

### ఉర్దూ యూనివర్సిటీ భూముల అంశం...

## ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి
ఆయన సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌లా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం భూములు లాక్కోవడం ఇదే మొదటిసారి కాదని ఆయన అన్నారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి కూడా 100 ఎకరాలు తీసుకున్నారని, ఈ విషయానికి సంబంధించి విద్యార్థులు పోరాడినప్పటికీ ఆందోళనను అణిచివేశారని అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోనూ ఇదే విధమైన భూదందా చేశారని మండిపడ్డారు. అక్కడ 400 ఎకరాలు తీసుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా తీసుకుని ఆదేశాలు ఇచ్చేవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు.

## సికింద్రాబాద్ గుర్తింపును దెబ్బతీసే కుట్ర జరుగుతోంది: తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలన్న తలసాని**

**11వ తేదీన కీలక సమావేశం నిర్వహిస్తామని ప్రకటన**

**17న భారీ ర్యాలీ నిర్వహిస్తామన్న తలసాని**




సికింద్రాబాద్‌కు ఉన్న ఘనమైన చరిత్రను, ప్రత్యేక గుర్తింపును దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. పద్మారావునగర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... సికింద్రాబాద్ అస్థిత్వం కాపాడుకోవడం కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 11వ తేదీన బాలంరాయిలోని లీ ప్యాలెస్‌లో కీలక సమావేశం నిర్వహించనున్నట్లు తలసాని తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ వాణిజ్య, వ్యాపార, కార్మిక సంఘాల నేతలు, కాలనీలు, బస్తీల కమిటీ ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ఈ సమావేశంలో ఈ నెల 17న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు నిర్వహించనున్న భారీ ర్యాలీతో పాటు భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని తలసాని హెచ్చరించారు. అవసరమైతే దశలవారీగా ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు, ఇతర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన పోరాటం కాదని, సికింద్రాబాద్ ప్రాంత ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన ఉద్యమమని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా, సికింద్రాబాద్ చరిత్రను, సంస్కృతిని పక్కన పెట్టి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని తలసాని విమర్శించారు. ఇలాంటి నిర్ణయాలు నియంతృత్వ ధోరణిని స్పష్టంగా చూపిస్తున్నాయని అన్నారు. సికింద్రాబాద్ ప్రత్యేకతను కాపాడుకోవాలంటే ప్రజలంతా ఒక్కటై నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# అర్వపల్లి జాజీరెడ్డిగూడెం హాజరత్ సయ్యద్ మౌలాలి ఉర్సు ఉత్సవానికి పనులు ప్రారంభం

**మౌలాలి గందోత్సవంలో తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామెల్ గారు గందోత్సవం పాల్గొంటారు**

**సీకే న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్:** హజరత్ సయ్యద్ మౌలాలి గంధం 16వ తారీకు ఉర్సు ఉత్సవానికి ముజే వారి సయ్యద్ అమ్జాద్ సాబ్ గారు ముజవరిగా గత 40 సంవత్సరాల నుండి మౌలాలి గారి గంధం ఎంతో ఘనంగా జరిపారు అదేవిధంగా హజరత్ సయ్యద్ నసీరుద్దీన్ బాబా దర్గా నుండి గంధం బాబా గారికి హజరత్ సయ్యద్ మౌలాలి బాబా గారికి గందోత్సవం ఎంతో ఘనంగా భక్తులు జరుపుకుంటారు ఈ గందోత్సవంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గారు ఈ గందోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొంటారు ముస్లిం మైనారిటీ హనుమకొండ అధ్యక్షులు సయ్యద్ అజీజ్ సభ్యులు నవీన్ షేక్ అజీజ్ సయ్యద్ ఇస్మాయిల్ మధు,పి మురళి, జావిద్ నాగరాజు మునీరు నసీమా రాణమ్మ నరసింహ గీత పాండు యాకయ్య వెంకన్న ఉస్మాన్ ఉమ్మయ్య సోమయ్య తదితరులు పాల్గొన్నారు



# కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే 1.708 మంది అనుమానితులు...

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 09:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే ,గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో 1,708 మంది కుష్ఠ అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి 1 వ తేది నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు మరియు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు కుష్ట అనుమానితులను పరీక్షించి నిర్ధారణ చేయడం జరుగుతుంది , ఇందులో ఇప్పటివరకు 1,013 మందిని పరీక్షించి 22 మందిని కుష్ట వ్యాది గ్రస్తులు గా నిర్ధారించి మందులు యివ్వడం జరిగింది. వచ్చినటువంటి అనుమానిత కేసులలో కొమరారం, గుండాల , రొంపేడు చంద్రుగొండ, ఏర్ర గుంట ఆరోగ్య కేంద్రాల పరిదిలో కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .తుకారాం రాథోడ్ తెలిపారు. గత నెల చివరి వరకు జిల్లాలో కుష్టు వ్యాధి మందులు వాడే వారి సంఖ్య 52 మంది , యిందులో 45 ఎంబీ కేసులు గా 7 పిబి వ్యాధిగ్రస్తులు గా మందులు వాడుతున్నారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలో 37 మంది , భద్రాచలం డివిజన్ పరిధిలో 15 మంది వ్యాధికి చికిత్స నిమిత్తం మందులు వాడుతున్నారు, మరియు డీఎం & హెచ్ఓ మాట్లాడుతూ మిగిలిన అనుమానిత వ్యక్తులను త్వరలో నిర్ధారించి మందులు అందజేస్తామని తెలియచేసారు. సమసమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర్ణంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి, తిమ్మిరిగా, గిచ్చిన నొప్పి లేవకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి, అది కుష్ట వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు.వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును. అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. సమాజంలో ఇంకా కుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి ,వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి. భద్రు మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో సంక్షేమ సంబురం



- రూ.22.20కోట్ల సంక్షేమ పథకాల చెక్కులు అందించిన కూనంనేని
- అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యతనిస్తున్నాం
- పేదల ఆర్థికభారాన్ని మోయడం అభినందనీయం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,**పేదవర్గాలకు మునుపెన్నడూ లేనివిధంగా పెద్ద మొత్తంలో సంక్షేమ పథకా డబ్బులు మంజూరు కావడంతో కొత్తగూడెం నియోజకవరంలో సంక్షేమ సంబురం నెలకొంది. కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకంలో 201మంది లబ్దిదారులకు మంజూరైన రూ.2.12కోట్ల విలువైన చెక్కులు, అదేవిధంగా చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ పథకంలో 50 మందికి మంజూరైన రూ.20.70లక్షల విలువైన చెక్కులను కొత్తగూడెం క్లబ్బులు జరిగిన కార్యక్రమంలో శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు, ప్రజాసంక్షేమ పథకాలకు సమప్రాధాన్యతనిస్తుంన్నామని, పార్టీలకతీతంగా ప్రతిపేదకుటుంబానికి సంక్షేమ పథకాలు, అభివృద్ధిఫలాలు అందిస్తున్నామన్నారు. పేదకుటుంబాల ఆర్థికాభిరాన్ని తీర్చేందుకు ప్రభుత్వం సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలుచేయడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు చేరవేయడమే తన బాధ్యతని, ముఖ్యంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి పథకం ఆర్థిక భరోసానిస్తుండగా, ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామాలను పూర్తి స్థాయిలో అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు పూర్తినమ్మకాన్ని కలిగించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, డిప్యూటీ కలెక్టర్ పానెం కృష్ణ, తహసీల్దార్లు వనం కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ దారా ప్రసాద్, సర్పంచులు, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# గోదావరి జలాలుఆధునిక సాగుతో భద్రాద్రి జిల్లా వ్యవసాయంలో అగ్రగామి



- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రాష్ట్ర ఇరిగేషన్ & సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అశ్వరావుపేటలో రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం అభివృద్ధి కార్యక్రమాలకు ఘన శ్రీకారం

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వరావుపేట ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,**రైతుసంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రైతుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ & సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి లు స్పష్టం చేశారు.స్థానిక అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఫుడ్ స్టాల్ను మంత్రులు సందర్శించారు. అనంతరం నిర్వహించిన రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళన సభ (రైతు మేళ)లో పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షత వహించగా,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఏ పిఓ బి. రాహుల్, జిల్లా స్థాయి ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పూజ్యులు ఎన్టీఆర్ దీవెనలతో అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు కావడం చారిత్రాత్మకమని, గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సశ్యశ్యామలం చేయడం తన జీవిత కోరిక అని తెలిపారు.గత ప్రభుత్వంలో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌కు డీపీఆర్‌లో చోటు లేకపోయిందని, ప్రస్తుత ప్రభుత్వంలో కెనాల్స్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు.నాల్గో పంప్ హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు అందనున్నాయని వెల్లడించారు.ఆయిల్ పామ్ సాగులో కోకో, జాజి, వక్క, మిరియం వంటి అంతర పంటల సాగుతో రైతులకు అదనపు లాభాలు లభిస్తాయని చెప్పారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం పట్టుదలగా ఉందని, దీని ద్వారా రైతులకు మహర్దశ రానుందని పేర్కొన్నారు.సన్నకారు రైతులకు మేలు చేసేలా వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సంక్రాంతి నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు.2047 నాటికి వ్యవసాయ రంగం ద్వారా 470 బిలియన్ డాలర్ల వాటా సాధించడమే తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యమని వివరించారు. సీతారామ ప్రాజెక్టును భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగం

ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

వ్యవసాయానికి నీరే ప్రాణమని,గోదావరి జలాలను చివరి ఎకరానికి చేరేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను నీటిపారుదల,వ్యవసాయం పరంగా దేశానికే ఆదర్శంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు . సీతారామ ప్రాజెక్టుతో పాటు అనుబంధ కాలువల నిర్మాణం ద్వారా రైతులకు శాశ్వత నీటి భరోసా కల్పిస్తామని తెలిపారు. సాగునీటి వసతులు పెరిగితేనే రైతుల ఆదాయం పెరుగుతుందని,అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖతో సమన్వయంతో పనిచేస్తామని అన్నారు.అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం ఈ సందర్భంగా అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి, బాలికల కోసం హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు, వ్యవసాయ యాంత్రీకరణ పథకం,జాతీయ సహజ వ్యవసాయ మిషన్‌ను అధికారికంగా ప్రారంభించారు.అలాగే భూసార పరీక్షలు, మొక్కల విశ్లేషణకు ఉపయోగపడే ఆధునిక ప్రయోగశాలను ప్రారంభించి, సహజ వ్యవసాయం, ఆధునిక సాంకేతికత, ఖర్చులు తగ్గించి ఉత్పాదకత పెంచుకునే విధానాల పై రైతులకు అవగాహన కల్పించారు.జారె ఆదినారాయణ వ్యాఖ్యలు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ “రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. రైతుల ఆదాయం పెరిగేలా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నాం. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలను రైతులకు ఉపయోగపడే కేంద్రంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు.అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రులు నేరుగా విని, వారి సూచనలపై స్పందిస్తూ ప్రభుత్వ పథకాలపై స్పష్టత కల్పించారు. ఈ రైతు మేళా రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

# ప్రజల సూచనల మేరకు గోదావరి నది హారతి ఈ వారం నుంచి ప్రతి ఆదివారం. : జిల్లా కలెక్టర్

- ఈ నెల 11న భద్రాచలం గోదావరి నది హారతి కార్యక్రమం,




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 09,** ఏరు ది రివర్ ఫెస్టివల్ లో భాగంగా భద్రాచలంలో గోదావరి నది హారతి కార్యక్రమం ప్రారంభమై కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజలు, భక్తులు, పండితుల నుంచి వచ్చిన సూచనలు, విన్నపాలు మరియు సలహాలను పరిగణలోకి తీసుకొని, గత వారం ముందుగానే ప్రకటించినట్లుగా ఈ వారం నుంచి ప్రతి ఆదివారం నది హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

గత రెండు శనివారాల లో భద్రాచలం గోదావరి ఘాట్ వద్ద నిర్వహించిన నది హారతి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. ప్రజల సౌకర్యం, స్థానిక సంప్రదాయాల పరిరక్షణ, అలాగే కార్యక్రమానికి మరింత విస్తృత భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో గోదావరి నది హారతి కార్యక్రమాన్ని ఇకపై ప్రతి ఆదివారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

గోదావరి నది ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, నది పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని గోదావరి నది సంరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద తల్లిదండ్రులకు వరం, కళ్యాణ లక్ష్మి పథకం. ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**సికే న్యూస్ జనవరి 9 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం.ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి , ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ జ్యోతిఏలియా ముఖ్య అతిథిగా హాజరై చెక్కులను కల్యాణ లక్ష్మి అర్హులందరికీ అందించినారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి కళ్యాణ లక్ష్మి అర్హతలు పొందిన వారందరితో మాట్లాడుతూ ప్రతి పేదవారి తల్లిదండ్రులకు ఇదొక గొప్ప వరమని ,ప్రభుత్వం ఎంతో దృఢ సంకల్పంతో సహాయాన్ని అందిస్తూ ముందడుగు వేస్తుంది ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవారి ఇంటికి ఈ ప్రభుత్వ ఫలాలను అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం ప్రజలందరూ మర్చిపోకూడదని అన్నారు.

# హెల్త్ శ్రానిటేషన్ & న్యూట్రిషన్ కమిటీ తరపునహెల్త్ క్యాంపు నిర్వహించిన డాక్టర్ సుప్రియ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలోని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ & న్యూట్రిషన్ కమిటీ గ్రామ ప్రజలకు హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలను వారి ఇంటి వద్దకే తీసుకెళ్లడం, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన ఒక కార్యక్రమం. ఇందులో భాగంగా గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, బీపీ, షుగర్ వంటి వ్యాధుల గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం, పిల్లలకు టీకాలు వంటివి గుర్తించి వారికి ఉచిత వైద్య సేవలు చేసి బాధితులకు ఉచిత మందులు పంపిణీ చేయటం . గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ మన పరిసరాలలోని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనం ఆహారం తీసుకుంటున్న తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయి, హోటల్లో వాడుతున్న ప్లాస్టిక్ పార్సల్ తీసుకురావడం వల్ల మనకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నది దీని అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడం ఆరోగ్యము మనిషి ప్రాథమిక హక్కు ప్రతి ఒక్కరూ ఆరోగ్యముగా ఉండాలి, ఆరోగ్యముగా ఉండడానికి ప్రయత్నించాలి, మంచి ఆరోగ్య పరిసరాలను కల్పిఋచుకోవాలి ఆరోగ్య కార్యకర్త తదితరులు పాల్గొన్నారు

# చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ ధనాలకోట రామారావు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సరైన సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం లో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. ఔషధాల సరైన సమయానికి వస్తున్నాయా లేదా ఏదైనా కొరత ఉందా అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఎవరైనా వైద్యం పట్ల ప్రజల పట్ల విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా మండలంలో ఉన్న మ్యామ్ పిల్లల్ని శ్యామ్ పిల్లలను జిల్లాలో ఉన్న ఎన్ఆర్సికి పంపించవలెనని సూచించారు అదేవిధంగా సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరియు హైరిస్కున్న కేసులను డిహెచ్ కి పంపించవలెనని సూచన చేసినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్తాఫ్, సూపర్వైజర్స్ సిబ్బంది



## ప్రైవేటు స్కూలు డ్రైవర్లకు ఉచిత రక్త పరీక్షలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని ఆదర్శ మరియు గ్లోబల్ స్కూల్లో ఉన్న డ్రైవర్లకు ఉచిత ఆరోగ్య పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతకానియందు నిర్వహించినది ఇందులో కిడ్నీ షుగరు బిపి కొలెస్ట్రాల్ బ్లడ్ మొదలైన పరీక్షలు నిర్వహించిన అయినది మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారుద

## కారుకొండ రామవరం యు ఎఫ్ డబ్ల్యు సి ను సందర్శించిన డి ఎం హెచ్ ఓ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లా కేంద్రంలోని కారుకొండ రామవరం యు ఎఫ్ డబ్ల్యు సి కొత్తగూడెంను సందర్శించడం జరిగినది. జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమమును ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది . ప్రజలతో ఆయా గ్రామాలలో వారి ఇంటి చుట్టూపరిసరాలను శుభ్రంగా ఉంచేటట్లు వారికి అవగాహన ఇవ్వాలని తెలియజేశారు. రికార్డులను పరిశీలించారు అదేవిధంగా యు ఎఫ్ డబ్ల్యు సి కొత్తగూడెం ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే గదిని పరిశీలించి, మందులను సరైన ఉష్ణోగ్రత ను మెయింటెన్ చేయాలని, ఒకసారి ఓపెన్ చేసిన వయల్ మీద తేదీ సమయం తప్పకుండా రాసి కంటైనర్లు నిల్వ చేయాలని సూచించారు. రికార్డులను సక్రమంగా రాసి భద్రంగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మోహన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన, పార్టీ నేతలు



**జనవరి 09 సీ కే న్యూస్ చేగుంట :**చేగుంట / మాచిన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిండ్ల సత్తయ్య, తల్లి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మామిండ్ల సత్తయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా వారి మృతికి సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ఓదార్చారు, ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, తీర్మలాపూర్ సర్పంచ్ బండారు లాలు, మాచిన్‌పల్లి సర్పంచ్ నాగరాజు,గణేష్ పంచమి,దుబాశి భాస్కర్,అంగడి లింగం,సాయి గౌడ్,ఎల్లం తదితరులున్నారు.

## పైల్వాన్ పురం నుండి రెడ్లరేపాకకు వెళ్లే బీటీ రోడ్డు కు శంకుస్థాపన.

• ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 10.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామం నుండి రెడ్లరేపాక కు వెళ్లే బీటీ రోడ్డు రెండు కిలోమీటర్ల దూరం కు ఎమ్మెల్యే నిధులు కేటాయించి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసినారు. గ్రామ శాఖ సమక్షంలో సర్పంచ్ బద్దం కరుణ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీటీసీ రమేష్ జాంగిర్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ గ్రామయువత నాయకులు, మండల నాయకులు రేసు బుచ్చిరెడ్డి కంచనపల్లి సర్పంచ్, దేశ బోయిన బాలస్వామి రెడ్ల రేపాక సర్పంచ్, జిల్లా నాయకులు గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ సిలుమూరి సత్తిరెడ్డి బత్తిని సహదేవు కాసుల వెంకన్న కొండూరు బాలరాజు బత్తిని లింగయ్య మైపాల్ వలిగొండ సర్పంచ్ వెంకట పాపిరెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు

## 2026నతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించడం జరిగింది.

ఖమ్మం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ను భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.

ఈ క్యాలెండర్ కొత్త సంవత్సరంలో ప్రజల జీవితాల్లో ఆశ, శాంతి, అభివృద్ధి వికసించాలని ఆకాంక్షిస్తున్నదానికి ప్రతీకగా నిలుస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు.

ఈ కార్యక్రమంలో మత్కెపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, నన్నయ్య శ్రీనివాసరావు , ఓర్సు వీరభద్రం కోటేశ్వరరావు తోటకూర ప్రగతి ఆవుల నాగేశ్వర్ , కొమ్మిని రామారావు ఎండబెల్లి శ్రీనివాసరావు గారు మరియు మండల నాయకులు పాల్గొన్నారు..



## 25 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంఓపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.


**కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పేదలకు రూ.7,65,000 మేరకు లబ్ధి...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,**ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకునేందుకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్)నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గాని కి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.7,65,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో..కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, తదితరులుతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరేలా, ఆరోగ్య భరోసా లభించేలా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా

**జనవరి 9 ( సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండల కేంద్రంలోని గీతా హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, గీత స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ఉత్సవాలు, భోగి మంటలు పిల్లలను ఎంతో ఆకట్టుకున్నాయి. అలాగే విద్యార్థిని విద్యార్థులు నృత్య కళా ప్రదర్శన చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్పన మాట్లాడుతూ సంక్రాంతి తెలుగు సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన, ఆనందకరమైన పండుగలలో ఒకటి. ఈ పండుగ ఒక కొత్త మార్పును, కొత్త ఆశలను తీసుకు రావాలని రైతులు పండించిన ధాన్యాన్ని ఇంటికి చేర్చుకుని, సంతోషంతో జరుపుకునే పండుగ అని, ప్రకృతి శక్తులకు, భూమి తల్లికి, పశువులకు కృతజ్ఞతలు తెలియజేసే పండుగ అని, సంప్రదాయాలు, పల్లె జీవనం, కుటుంబ అనుబంధాలను ప్రతిబింబించే మూడు రోజుల భోగి, సంక్రాంతి (మకర సంక్రాంతి), కనుమ అని మూడు రోజులు పండుగ, అందమైన రంగవల్లులు ముగ్గులు గంగిరెద్దుల ఆటలు, పాటలతో సంబరాలు కొత్త బట్టలు విద్యార్థులు ధరించి, ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గీత పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, డైరెక్టర్లు



ప్రసాద్,ప్రసన్న, శరణ్య ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## ఖమ్మం1 బ్రాంచ్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** శ్రీ చైతన్య స్కూల్, ఎన్‌టీఆర్ సర్కిల్, ఖమ్మం1 బ్రాంచ్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీజీఎం చేతన్ మా ధుర్, ప్రిన్సిపాల్ రావూరి నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ యాచమనేని శశాంక్ తో పాటు ఇతర సిబ్బంది హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగోలీ చిత్రాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నివేదిత మాట్లాడుతూ,



సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను, సంప్రదాయాలు, సంస్కృతి విలువలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించేలా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు.మొత్తంగా ఈ సంక్రాంతి సంబరాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరి సహకారంతో అత్యంత ఘన విజయంగా ముగిశాయి.





## ఇందిరమ్మ ఇళ్ళు పరిశీలించిన హౌసింగ్ ఏఈ సుప్రియ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళను హౌసింగ్ ఏఈ సుప్రియ మరియు సర్పంచ్ పర్చ రామచంద్రరావు పరిశీలించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ త్వరగా ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.. బిల్లులు త్వరగా మంజురు అయ్యేలా చూస్తామని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు..



## భద్రాచలం పట్టణంలో వాహనాల విస్తృత తనిఖీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,**భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్ నియమాలు కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. పట్టణం లోని పాత మార్కెట్ రహదారి సహా ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.

ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న వాహనాలు, పెండింగ్ చలానాలు చెల్లించని వాహనాలను పోలీసులు ప్రత్యేకంగా పరిశీలించారు. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ), ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనదారులపై చర్యలు తీసుకుని చలానాలు విధించారు.అలాగే హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నవారు, ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్స్ ఉల్లంఘన వంటి ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై కూడా పోలీసులు చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా అన్ని చట్టబద్ధమైన పత్రాలు వెంట ఉంచుకుని ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.

### నూతన మొక్కలు పెంపకం పనులు ప్రారంభించిన

## సర్పంచ్ చాపలమడుగు వీరబాబు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

తిరుమలాపురం గ్రామ పంచాయతీ నర్సరీలో నూతన మొక్కల పెంపకం కొరకు ఎర్రమట్టిని రోటవేటర్ వేసి పనులను ప్రారంభించి ఈ మొక్కలు పెంచే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు తీసుకొని త్వరగా మొక్కలు పెంచే విధంగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మేట్ కు మడిపల్లి రామకృష్ణకు వివరించారు.ఈ కార్యక్రమం లో సైదులు,రాములు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చిన్నమాండవ గ్రామంలో బ్యాంకు వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాగులవంచ శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యంతో చిన్నమండవ గ్రామంలో సర్పంచ్ పర్చ రామచంద్రరావు అధ్యక్షతన కళాజాత ప్రదర్శన , మ్యాజిక్ షో నిర్వహించారు. ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని గ్రామస్తులు మధ్య విజయవంతం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత, సాంకేతిక అక్షరాస్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు.. ముఖ్యంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన , జనరల్ ఇన్సూరెన్స్, డిజిటల్ నేరాల నుంచి ఎలా జాగ్రత్త తీసుకోవాలో కూడా ప్రజలకు తెలియజేశారు.. కళాజాత రూపంలో కామెడీ జోక్స్ తో ప్రజలను ఆకట్టుకున్నాయి ఈ అంశాలను వివరించడం గ్రామస్తుల ఆసక్తిగా కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ బ్యాంక్ మేనేజర్ నాగ సురేష్, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ , ఉపసర్పంచ్ తంగిరాల మాధవి, వార్డ్ మెంబర్స్ గుండ్ల బేబీ రాణి గుండ్ల భద్రమ్మ కళాకారులు విభూతి శ్రీనివాసరావు , విప్ప ఏడుకొండలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు...

## సర్పంచ్ పర్చ రామచంద్ర రావు ని సన్మానించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాబు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండలం చిన్నమాండవ గ్రామానికి నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన పర్చ రామచంద్రరావు ని గతంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.. అనంతరం పాఠశాలకు వెళ్లి సందర్శించారు, పాఠశాలకు కు అవసరమైన నిధులు వచ్చేలా చూడాలని సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.. పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కోరారు. ఉపాధ్యాయులు పుల్లారావు , పూర్ణచందర్రావు అంజిత్ ఖాన్ పూర్వ విద్యార్థులు బండి అప్పారావు ,జానీ, శ్రీను, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు..



# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి




జడ్జిదేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),జనవరి 09,** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలమైన కు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం కొత్త బస్టాండ్ ఏరియా నందు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని, ఫోర్ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, ముఖ్యంగా స్కూల్ పిల్లలకు తీసుకువెళ్లే ఆటో డ్రైవర్లు పరిమితిని మించి పిల్లలను తీసుకువెళ్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, పిల్లలను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు పరిమితికి లోబడే పిల్లలను తప్పనిసరిగా షిఫ్ట్ ప్రకారంగాపిల్లల్ని సురక్షితంగా వారి ఇంటి వద్ద దింపాలని, పాదాచారులు విధిగా జీబ్రా క్రాసింగ్ ద్వారానే రోడ్డు దాటాలని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు జడ్జి ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, డిఎస్పి చంద్రబాను, సీఐ టీ. సురేష్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, ఆటో యూనియన్ ప్రెసిడెంట్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

హయత్‌నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్

**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ సీ కే న్యూస్ ప్రతినిధి,**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని హయత్‌నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, క్రమశిక్షణతో వాహనాలు నడిపితే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా టిజిఆర్టిసి ఆధ్వర్యంలో శుక్రవారం హయత్‌నగర్ బస్టాండ్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల రేటు ఆందోళనకరంగా పెరుగుతోందని, ముఖ్యంగా మితిమీరిన వేగం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, నిద్రమత్తు, నిర్లక్ష్యంగా ఓవర్‌టేకింగ్ చేయడం, రోడ్డు నిబంధనలపై అవగాహన లేకపోవడం వంటి కారణాల వల్ల ఎక్కువ ప్రమాదాలు




జరుగుతున్నాయని తెలిపారు. డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించి భద్రతే లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్-1 డిపో మేనేజర్ జలగం విజయ్, సహాయ ఇంజనీర్ సురేందర్‌తో పాటు డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనము చేసిన సర్పంచ్.



మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయనాగన్న గౌడ్.

**పాలకుర్తి సీ కే న్యూస్ ప్రతినిధి,** పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న సందర్శించినారు శుక్రవారంవిద్యార్థినిలతో కలిసి భోజనం చేసి, భోజనంలో నాణ్యతపెంచాలని ,అదేవిధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని, విద్యార్థుల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వివిధ రకాల కూరగాయలతో భోజనాన్ని అందిస్తుందని కాబట్టి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండే విధంగా వంట మనుషులు ,అదే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా బాధ్యతగా ఉండలని సూచించారు,

ఈ సందర్భంగా రేపటినుండి సంక్రాంతి సెలవులు రాబోతున్నాయని విద్యార్థులు ఇంటి వద్ద పతంగులు ఎగురవేసేటప్పుడు జాగ్రత్త వహించాలని, అవి ఎగరవేసేటప్పుడు విద్యుత్ ప్రమాదాలు జరగడం ఇంటి పైకప్పుల నుండి కింద పడడం వంటివి జరిగే ప్రాణాలకే ప్రమాదం వచ్చే అవకాశం ఉంటుందని ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లలపై నిఘా పెట్టాలని సూచించారు. అదేవిధంగా సంక్రాంతి పండుగను పిల్లలు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అందరితో కలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అందరికీ కూడా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదపాక కిరణ్, వార్డు సభ్యులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి,కమ్మగాని వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు శోభారాణిఉపాధ్యాయులు మల్లికార్జున రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులపై నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమం తప్పదు

● ఆస్కాని మారుతి సాగర్






**కుత్బుల్లాపూర్ సి కే న్యూస్**తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టిడబ్ల్యూజే-ఎ-143) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సూరారం వి.ఐ.పి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అక్రిడిటేషన్ కార్డుల కోత, కొత్త జీవోలతో జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్రాంతి అనంతరం ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం టిడబ్ల్యూజే-ఎ-143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులు: సింగిరెడ్డి కృష్ణారెడ్డి

అధ్యక్షులు: మాదగారి సుగ్రీవుడు (సీనియర్ జర్నలిస్టు ప్రజాజ్వాల ఎడిటర్) ప్రధాన కార్యదర్శి, నాలేటి మాధవరెడ్డి, కోశాధికారిగా, ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు, మహేందర్ రెడ్డి, బాన్సువాడ వెంకటేష్, కోడ శ్రీనివాస్, కళ్యాణ్ లు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా, సాయి జుట్టు, ప్రమోద్, సూర్య చందర్, ప్రసాద్ కార్యవర్గ సభ్యులుగా, యాకూబ్, పాండురంగ, బిక్షపతి, పలనాటి శివకుమార్ లు ఎన్నికయ్యారు.

కార్యనిర్వాహక కార్యదర్శులుగా, పెంటయ్య, సందీప్, లు ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, మాజీ అధ్యక్షులు అమరేందర్, రాష్ట్ర నాయకులు ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, రవిచంద్ర, శివాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత మెరుగైన, సులభమైన ప్రభుత్వ సేవలు..


● ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, సి కే న్యూస్:**ప్రజలకు మరింత మెరుగైన, సులభమైన ప్రభుత్వ సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. తహసీల్దార్, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఆధునిక వసతులతో రూ.225 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనం ప్రజలకు మరింత మెరుగైన, సులభమైన ప్రభుత్వ సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. వివిధ కార్యాలయాలను ఒకేచోట ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను సులభంగా పొందే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన భవనం ప్రారంభంతో పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా, వేగవంతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతతో పాటు ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంతరెడ్డి, ఎమ్మార్వో సునీత, ఏసీపీ కేపీవీ రాజు, డీఈ, సీఐ మహేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, భూపతిగల్ల మహిపాల్, ముత్యాల రాజశేఖర్ రావు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పుల్లింగ్ చేస్తే ఇన్ని లాభాలా..?

ఆయిల్ పుల్లింగ్ అనేది పురాతన ఆయుర్వేద పద్ధతి. నోటి ఆరోగ్యం, తెల్లటి దంతాలు, మంచి శ్వాస కోసం ఇది ప్రాచుర్యం పొందుతోంది. సెలబ్రిటీలు కూడా దీనిని అనుసరిస్తున్నారు. నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను తొలగించి, చిగుళ్ల సమస్యలు, దుర్వాసన తగ్గిస్తుంది. కొబ్బరి లేదా నువ్వుల నూనెతో 15 నిమిషాలు పుక్కిలించడం సరైన మార్గం. ఇది మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. చాలా మంది దంతాలు, చిగుళ్ళకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటారు. ఇది క్రమంగా వారి మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం అనేది శరీరంలోని మిగిలిన భాగాలను జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, మంచి ఆరోగ్యానికి కూడా అంతే ముఖ్యం. అందువల్ల, ఈ రోజు మనం ఆయిల్ పుల్లింగ్ లేదా నూనెతో పుక్కిలించడం గురించి మీకు చెప్పబోతున్నాం. మీ సమాచారం కోసం, ఇది దంతాలు మరియు చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే పురాతన ఆయుర్వేద పద్ధతి అని మీకు తెలియజేద్దాం. ఇది నోటి బ్యాక్టీరియాను తగ్గిస్తుంది మరియు నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ సందర్భంలో, ఈ రోజు మనం ప్రతి ఉదయం ఆయిల్ పుల్లింగ్ యొక్క ప్రయోజనాలు మరియు సరైన పద్ధతి గురించి మీకు చెప్పబోతున్నాం. ప్రఖ్యాత యోగా గురువు మరియు రచయిత్రి డాక్టర్ హంసా యోగేంద్ర తన యూట్యూబ్ ఛానెల్‌లోని వీడియోలో ఈ సమాచారాన్ని పంచుకున్నారు. ఆయిల్ పుల్లింగ్ గుర్తుందా..? దాదాపుగా అందరికీ గుర్తుండే ఉంటుంది.. ఈ పురాతన ఆయుర్వేద పద్ధతి ఇప్పుడు బాగా ప్రాచుర్యం పొందుతోంది. చాలా మంది సెలబ్రిటీలు ప్రస్తుతం




దీని గురించి ప్రస్తావించారు. బాలీవుడ్ గ్లామరస్ హీరోయిన్ శిల్పా శెట్టితో సహా చాలా మంది తారలు ఈ పద్ధతిని పాటిస్తారు. ఈ ఆయుర్వేద పద్ధతిలో నోటిలో నూనె పోసుకుని, కొన్ని నిమిషాలపాటు పుక్కిలిస్తారు. ఆపై దానిని ఉమ్మివేయాలి. ఇది మీ దంతాలు, చిగుళ్ళను శుభ్రపరచడమే కాకుండా నోటి దుర్వాసనను తొలగిస్తుంది. అంతేకాదు..ఆయిల్ పుల్లింగ్ మానసిక ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఆయిల్ పుల్లింగ్ గురించి చాలా వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంచుతుందని, మీ ముఖానికి మెరుపును తెస్తుందని అంటున్నారు. ప్రతి రోజు ఉదయాన్నే ఆయిల్ పుల్లింగ్ చేయటం వల్ల నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను క్రమంగా తగ్గిస్తుంది. తత్ఫలితంగా ఇది నోటి దుర్వాసన, పంటి, చిగుళ్ల నొప్పి, వాపు, ఇన్ఫెక్షన్ల వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. మీకు నోటి దుర్వాసన సమస్య ఉంటే మీరు ప్రతిరోజూ ఆయిల్ పుల్లింగ్ ప్రయత్నించవచ్చు. ఇది దుర్వాసన కలిగించే బ్యాక్టీరియా, టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. మీ శ్వాసను తాజాగా మారుస్తుంది. పసుపు దంతాలను వదిలించుకోవడానికి క్రమం తప్పకుండా ఆయిల్ పుల్లింగ్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది క్రమంగా దంతాలను తెల్లగా, ప్రకాశవంతంగా చేస్తుంది.

# ఉప్పు, తాగే నీటిలోనూ ప్లాస్టిక్ ముక్కలేనా?

ఆరోగ్యం కోసం మనం ఎంతో శ్రద్ధగా ఎంచుకునే ఆహార పదార్థాల్లో కూడా మన కంటికి కనిపించని ఒక భయంకరమైన శత్రువు దాగి ఉంటుంది. పండ్లు, కూరగాయలు, తేనె.. ఇలా ప్రతిదీ స్వచ్ఛమైనదే అని మనం అనుకుంటాం. కానీ ప్రస్తుత కాలుష్య ప్రపంచంలో ఈ పదార్థాల్లో కూడా మైక్రోప్లాస్టిక్స్ తిష్ట వేసుకుని కూర్చున్నాయి. కేవలం ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు వాడకపోతే సరిపోతుందని భావిస్తే పొరపాటే. మనం నిత్యం వాడే ఉప్పు నుండి తాగే నీటి వరకు ప్రతిచోటా ఈ ప్రమాదకర రేణువులు విస్తరించాయి. అసలు ఈ మైక్రోప్లాస్టిక్స్ మన ఆహారంలోకి ఎలా చేరుతున్నాయి? వీటి వల్ల కలిగే ఆరోగ్య నష్టాలను ఎలా అరికట్టాలి? 5 మిల్లీమీటర్ల కంటే చిన్నవిగా ఉండే ప్లాస్టిక్ పరమాణువులను మైక్రోప్లాస్టిక్స్ అంటారు. పారిశ్రామిక వ్యర్థాలు, ప్లాస్టిక్ ప్యాకెట్లలో ఆహారాన్ని నిల్వ చేయడం, నీటి కాలుష్యం వంటి కారణాల వల్ల ఇవి మన ఆహార గొలుసులో చేరుతున్నాయి. ముఖ్యంగా ప్యాక్ చేసిన పదార్థాల్లో వీటి పరిమాణం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని అరికట్టాలంటే ఆహార నిల్వ పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులు రావాల్సిన అవసరం ఉంది.

1. సముద్రాహారం: చేపలు, రొయ్యలు ఇష్టంగా తినేవారు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా రొయ్యలు, పీతలు వంటి గుల్ల కలిగిన జీవులు సముద్రంలోని మైక్రోప్లాస్టిక్స్‌ను ఎక్కువగా శోషించుకుంటాయి. కాబట్టి వీటికి బదులుగా పెద్ద



చేపలను ఎంచుకోవడం కొంత వరకు సురక్షితం. ఇవి ప్లాస్టిక్ ప్రభావానికి తక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది. 2. టేబుల్ సాల్ట్ లో ప్లాస్టిక్: మనం వంటల్లో వాడే సముద్రపు ఉప్పు తయారీ విధానం వల్ల అందులో మైక్రోప్లాస్టిక్ రేణువుల సాంద్రత ఎక్కువగా ఉంటోంది. దీనికి ప్రత్యామ్నాయంగా అయోడైజ్డ్ సాల్ట్ లేదా తగినంత శుద్ధి చేసిన ఉప్పును ఎంచుకోవడం మంచిది. వీలైనంత వరకు సహజ సిద్ధమైన పద్ధతుల్లో తయారైన ఉప్పును వాడటానికి మొగ్గు చూపాలి. 3. ప్లాస్టిక్ సీసాల్లో నీరు వద్దు: చాలామంది ప్రయాణాల్లో ప్లాస్టిక్ సీసాల్లో దొరికే నీటిని కొని తాగుతుంటారు. కానీ ఈ బాటిల్స్ నుండి మైక్రోప్లాస్టిక్స్ నీటిలో చేరుతాయి. దీనికి బదులుగా కార్బన్ లేదా యుఎఫ్ ఫిల్టర్లు ఉన్న నీటిని తాగడం శ్రేయస్కరం. ఈ నీటిని నిల్వ చేయడానికి ప్లాస్టిక్ సీసాలకు బదులుగా స్టెయిన్‌లెస్ స్టీల్ సీసాలు లేదా రాగి బిందెలను ఉపయోగించాలి. మైక్రోప్లాస్టిక్స్ మన కంటికి కనిపించని శత్రువులు. మన ఆహారపు అలవాట్లలో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ముప్పు నుండి కొంత వరకు తప్పించుకోవచ్చు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, గాజు, స్టీల్ పాత్రలను వాడటమే మన ఆరోగ్యానికి రక్ష.

# గుండె ఆరోగ్యం, షుగర్ కంట్రోల్ అన్నింటికీ ఇదే పరిష్కారం!



కరోనా తర్వాత నుంచి ప్రపంచంలోని అందరి దృష్టి ఆరోగ్యంవైపునకు మళ్లింది. ఫుడ్, లైఫ్‌స్టైల్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆరోగ్యానికి మంచిది అని తెలిస్తేనే దానిని తినడానికి ఇష్టపడుతున్నారు. ఇంటర్నెట్ ప్రపంచంలో ఇప్పుడు ఒక పండు పేరు విపరీతంగా వినిపిస్తోంది. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు.. ప్రతి ఇన్ ఫ్లుయెన్సర్ ఈ పండుతో రకరకాల రెసిపీలు చేస్తూ, దీని వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఊదరగొడుతున్నారు. మొదట్లో ఇది కేవలం ఒక ట్రెండ్ అని అందరూ అనుకున్నారు. కానీ వైద్య నిపుణులు మాత్రం దీనిని తక్కువగా అంచనా వేయలేమని చెబుతున్నారు. భారతదేశపు తదుపరి 'సూపర్ ఫ్రూట్' గా ఇది ఎదగబోతోందని అభిప్రాయపడుతున్నారు. పర్సిమన్స్ పండులో కేవలం ఒక రకమైన విటమిన్ మాత్రమే కాదు.. విటమిన్ ఏ, సి, ఇ, మరియు కె వంటి కీలకమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటితో పాటు పొటాషియం, కాపర్, మాంగనీస్ వంటి ఖనిజాలు కూడా ఇందులో సమృద్ధిగా లభిస్తాయి. డాక్టర్ వత్స తన ఇన్ స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నట్లుగా, ఈ పండులో కరిగే మరియు కరగని పీచు పదార్థం (ఫైబర్) అరుదైన కలయికలో ఉంటుంది. ఇది శరీరానికి అవసరమైన సూక్ష్మ పోషకాలను అందిస్తూనే, జీవక్రియను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది.

ప్రస్తుత కాలంలో గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, పర్సిమన్స్ ఒక వరప్రసాదంలా పనిచేస్తుంది. ఇందులో ఉండే కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ మన రక్తనాళాలను రక్షిస్తాయి. ఇవి శరీరంలోని ఎల్డీఎల్ (చెడు కొలెస్ట్రాల్) ను తగ్గించి, రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలనుకునే వారు ఈ పండును తమ డైట్ లో భాగం చేసుకోవడం ఎంతో శ్రేయస్కరం. మధుమేహంతో బాధపడేవారు పండ్లు తినడానికి భయపడుతుంటారు. అయితే పర్సిమన్స్ పండులోని ఫైబర్ కంటెంట్ గ్లూకోజ్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా అడ్డుకుంటుంది. ఇది మెటబాలిక్ ఫ్రెండ్లీ పండుగా గుర్తింపు పొందింది. అలాగే ఇందులో ఉండే టానిన్లు, పాలీఫెనాల్స్ శరీరంలో కలిగే స్వల్ప వాపులను తగ్గిస్తాయి.

## హెల్మెట్ థెరపీ అంటే?



మా పాప వయసు ఆరు నెలలు. తల వెనుకాల, ఒకవైపు ఫ్లాట్‌గా ఉంది. చూస్తేనే సరిగా లేదని అర్థమవుతున్నది.

మా పాప వయసు ఆరు నెలలు. తల వెనుకాల, ఒకవైపు ఫ్లాట్‌గా ఉంది. చూస్తేనే సరిగా లేదని అర్థమవుతున్నది. పిడియాట్రీషియన్‌కి చూపించాం. దానంతట అదే తగ్గిపోతుందని మొదట అన్నారు. తర్వాత హెల్మెట్ థెరపీ అవసరమంటున్నారు. ఇంత చిన్నపాపకి ప్రత్యేకమైన ట్రీట్‌మెంట్ ఉంటుందా? ఈ హెల్మెట్ థెరపీ పనిచేస్తుందా? మా బిడ్డ తల ఆకారం ఫ్లాట్‌గా ఎందుకు ఉంది? వివరించగలరు.

మీ పాప వయసు ఆరు నెలలు అంటున్నారు. తల ఒకవైపు ఫ్లాట్‌గా ఉందంటున్నారు. మిగతా ఏ లక్షణాలు లేవేమో అనుకుంటున్నాను. బహుశా ఇది 'పొజిషనల్ ప్లేజియోకెఫలి' అయి ఉండొచ్చు. బిడ్డను మొదటి ఆరు నెలలు వెల్లకిలా పడుకోబెడతాం. ఆ కారణంగా తల వెనుక భాగం ఫ్లాట్‌గా అయిపోయి ఉంటుంది. బిడ్డ తల ఒకవైపే తిరిగి ఉండటం ఇంకో కారణం. ఇది హానికరమైన సమస్య కాదు. బిడ్డ కూర్చోవడం, నిల్చోవడం మొదలైన తర్వాత ఆ ఆకారం మారిపోయి, సాధారణ రూపం వస్తుంది. కాకపోతే ఇది పడుకున్న కారణంగానే వచ్చిందా? లేక పుర్రె నిర్మాణంలో ఏదైనా లోపం ఉందా? అనేది తెలియాలి. పుర్రె నిర్మాణంలో అనేక ఎముకలు (సూచర్స్) అమరి ఉంటాయి. ఈ ఎముకల అమరిక సరిగా లేకుంటే తల ఆకారం సరిగా ఉండదు. ఈ సమస్యను 'క్రేనియోసినాస్టోసిస్' అంటారు. పుర్రె నిర్మాణంలోని (సూచర్స్) మూసుకుపోయి ఉన్నాయా? లేదా? తెలుసుకోవాలి. మీ బిడ్డకు ఈ సమస్య ఉందేమోనని పిల్లల వైద్యుడు పరీక్షించే ఉంటారు. ఒకవేళ మీ పాప సమస్య క్రేనియోసినాస్టోసిస్ అయితే తలపై చేయిపెట్టి నిమిరితే మధ్యలో గట్టిగా, ఉబ్బెత్తుగా చేతికి తగులుతుంది. కళ్లు కొంచెం ముందుకు వచ్చినట్టుగా ఉంటాయి. అలాగే మీ పాపకు మాడులో సాఫ్ట్ స్పాట్ ఉందో, మూసుకుపోయి ఉందో పరీక్షించాలి. మీరు చెప్పే వివరాల ప్రకారం పొజిషనల్ ప్లేజియోకెఫలి సమస్యే ఉండి ఉంటుంది. బిడ్డకు ఆరు నెలలు అంటున్నారు. కాబట్టి ఎక్కువ సమయం పొట్ట మీద పడుకోబెట్టి చూస్తూ ఉండాలి. బిడ్డను ఎక్కువ సమయం కారు సీట్లో, బౌన్సర్లలో కూర్చోబెట్టకండి. ఆర్థోపెడిక్ హెల్మెట్ థెరపీలో ప్రత్యేకమైన హెల్మెట్ తయారు చేసి వాడతారు. దీని వల్ల సమస్య పోతుంది. కానీ, సమస్య ఏ స్థాయిలో ఉందో వైద్యులే నిర్ణయిస్తారు. పిల్లల డాక్టర్‌ని, న్యూరో సర్జన్‌ని కలిస్తే మీకు సరైన సలహా ఇస్తారు.

## కళ్ల కింద వాపులు తగ్గించాలంటే..



మనలో చాలా మంది కళ్ల కింద సంచులతో ఇబ్బంది పడుతూ ఉంటారు. కళ్ల కింద చర్మం వాపులకు గురవడం వల్ల ఇలా జరుగుతుంది. వీటిని ఉబ్బిన కళ్లు, కళ్ల కింద వాపు, కళ్ల సంచులు ఇలా వివిధ రకాలుగా పిలుస్తూ ఉంటారు. స్త్రీ, పురుష భేదం లేకుండా అందరినీ ఈ సమస్య వేధిస్తుంది. దీని వల్ల ముఖం అంద విహీనంగా కనిపిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల, చర్మసంరక్షణను పట్టించుకోకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. చాలా మంది ఈ సమస్య నుండి బయటపడడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. కళ్ల కింద సంచులతో బాధపడే వారు ఇప్పుడు చెప్పే 5 విధాలను పాటించడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. కళ్ల కింద చర్మం తిరిగి మామూలు స్థితికి చేరుకుంటుంది, కళ్ల అందం పెరుగుతుంది. కళ్ల కింద వాపులకు గురైన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకు వచ్చే 5 విధానాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

మసాజ్ చేయడం..చాలా మంది వీపు, తలకు మాత్రమే మసాజర్లు ఉంటాయని అనుకుంటూ ఉంటారు. కానీ ఫేషియల్ రోలర్, కూలింగ్ ఐ రోలర్ వంటివి కూడా మనకు మార్కెట్ లో లభిస్తూ ఉంటాయి. వీటితో రాత్రిపూట కళ్ల చుట్టూ మసాజ్ చేయడం వల్ల చర్మానికి ఉపశమనం కలిగి చర్మం తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటుంది. కళ్ల కింద వాపులు తగ్గుతాయి. సోడియంను ఎక్కువగా తీసుకోవడం వల్ల కళ్ల కింద వాపు వస్తుంది. అధికంగా ఉప్పును తీసుకోవడం వల్ల శరీరంలో నీరు నిలిచి ఉంటుంది. దీంతో చర్మం వాపులకు గురైనట్టు ఉంటుంది. కళ్ల కింద కూడా అదే జరిగే అవకాశం ఉంది. కనుక ఉప్పును తీసుకోవడం తగ్గించాలి. రాత్రి పడుకునే సమయంలో ముఖానికి ఎటువంటి మేకప్ లేకుండా చూసుకోవాలి. మేకప్ తొలగించిన తరువాతే నిద్రించాలి. మేకప్ తొలగించకపోవడం వల్ల మస్కారా, లైనర్ వంటి వాటిలో ఉండే అవశేషాలు కంటిలో చిక్కుకుని ఇబ్బంది పెడుతూ ఉంటాయి. దీని వల్ల కళ్ల నుండి నీరు కారడం, కళ్ల కింద ఉబ్బినట్టుగా ఉండడం వంటివి జరుగుతాయి. కనుక రాత్రి నిద్రించే ముందు మేకప్ ను తొలగించడం చాలా అవసరం. క్రీమ్ ను వాడడం..కళ్ల కింద చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. కనుక హాని కలిగించని క్రీములను వాడాలి. కళ్ల కింద వచ్చిన ఉబ్బరాన్ని తగ్గించడానికి, అలసటను తగ్గించడానికి వోట్రే ఐ క్రీమ్ ను వాడాలి. దీనిని ఉపయోగించడం వల్ల కళ్ల కింద ఉబ్బరం తగ్గుతుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల శరీర ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కళ్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కళ్ల కింద వాపు వంటి సమస్యలు కూడా వస్తాయి. కనుక రోజూ 6 నుండి 8 గంటల పాటు అంతరాయం లేని నిద్రపోయేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే టీవీ, సెల్‌ఫోన్, ల్యాప్‌ట్యాప్ ల వినియోగాన్ని కూడా తగ్గించాలి. ఈ విధంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, చక్కటి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల కళ్ల కింద చర్మం వాపు తగ్గుతుంది.

# 'రాజాసాబ్' మూవీ రివ్యూ

**పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, కామెడీ చిత్రాల దర్శకుడు మారుతి కాంబోలో వచ్చిన మూవీ 'ది రాజా సాబ్' ప్రస్తుత =ఝయిఝ ఝఝఎ). హారర్ ఫాంటసీ కామెడీ థ్రిల్లర్ జానర్లో వచ్చిన మూవీ కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి. దానికితోడు భారీ బడ్జెట్‌తో పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను నిర్మించి గట్టి ప్రమోషన్స్ చేసింది. అలాగే, ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, రిద్ధికుమార్, నిధి అగర్వాల్ వంటి ముగ్గురు బ్యూటిఫుల్ హీరోయిన్స్ తో రావడం ఇదే తొలిసారి కావడంతో డార్లింగ్ ఫ్యాన్స్‌శ్రీలో మంచి క్యూరియాసిటీ పెరిగింది. ఈ క్రమంలో జీూచీ9 రిలీజ్‌శ్రీకు ఒక్కరోజే ముందుగానే (జనవరి 8న) ఏపీ, ఓవర్సీస్ థియేటర్స్‌ఎలో రాజాసాబ్ ప్రదర్శించారు. మరి సినిమాకు వచ్చిన మౌత్ టాక్ ఎలా ఉంది? సోషల్ మీడియాలో ఆడియన్స్ ఏం మాట్లాడుకుంటున్నారు? అనేది ఓ లుక్కేద్దాం..**




'ది రాజా సాబ్' సినిమా నిడివి 3 గంటల 9 నిమిషాల రన్‌టైమ్‌శ్రీతో వచ్చింది. కథ హారర్ వాతావరణంతో ప్రారంభమవుతుంది. ప్రభాస్ ఎంట్రీ మాత్రం సింపుల్‌గా ఉంటూ కథలోకి నేచురల్‌గా తీసుకెళ్తుంది. "ఈ చిత్రం కనిపించకుండా పోయిన తన తాత కనకరాజు కోసం, ప్రభాస్ చేసే అన్వేషణే సినిమా మెయిన్ కాన్సెప్ట్. ఒక దురాశపరుడైన ఓ యువకుడు, తన తాతకు చెందిన పాత భవనాన్ని అమ్మేయాలని చూస్తాడు. కానీ అది దెయ్యాల నివాసమని తెలుసుకుంటాడు. ఆ తర్వాత జరిగే సంఘటనలే" ఈ సినిమా కథ.

హారర్, ఫాంటసీ, యాక్షన్, కామెడీ అన్నీ కలిపి ఎంటర్‌టైన్ చేసేలా సినిమా సాగుతుంది. ఫస్ట్ హాఫ్‌లో దర్శకుడు హారర్‌తో పాటు కామెడీ, కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ మిక్స్ చేస్తూ ఆడియన్స్‌ను ఎంగేజ్ చేయడానికి ప్రయత్నించాడు. ప్రభాస్ తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో కథను తన భుజాలపై మోసే ప్రయత్నం చేశాడు. ముఖ్యంగా రెబల్ స్టార్ ఇంట్రడక్షన్ సీన్ అద్భుతంగా ఉందంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.

అలాగే, సంజయ్ దత్ ఎంట్రీ సీన్ చాలా భయానకంగా ఉందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ హారర్ ఫీల్‌ను మరింత పెంచిందని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి, ఫస్ట్ హాఫ్ డీసెంట్‌గా ఉందని పలువురు ట్విటర్ (ఎక్స్) వేదికగా తమ అభిప్రాయాలను షేర్ చేస్తున్నారు. సెకండ్ హాఫ్‌పై అంచనాలు పెరిగేలా సినిమా ప్రారంభ భాగం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సెకండ్ హాఫ్‌లో వచ్చే హాస్పిటల్ సీన్ బాగా వచ్చిందని, అలాగే చివరి 30 నిమిషాల క్లైమాక్స్ మూవీకి పెద్ద ప్లస్‌గా నిలిచిందని టాక్ వినిపిస్తోంది. క్లైమాక్స్‌ను మారుతి అత్యద్భుతంగా తెరకెక్కించాడని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇక సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్ బాగున్నాయన్న టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా దెయ్యానికి ప్రభాస్ భయపడే సన్నివేశాలు ప్రేక్షకులను పొట్టచెక్కలయ్యేలా నవ్విస్తున్నాయని సమాచారం.ప్రభాస్ కామెడీ టైమింగ్ ఈ సినిమాకు పెద్ద ప్లస్‌గా మారిందని ఫ్యాన్స్ చెబుతున్నారు. మ్యూజిక్ విషయానికి వస్తే, థమన్ 100 శాతం డ్యూటీ చేశాడని బ్యాక్ గ్రౌండ్ స్కోర్ గూస్‌బంప్స్ తెప్పిస్తోందంటూ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తానికి, 'ది రాజా సాబ్' బ్లాక్‌బస్టర్ అంటూ రెబల్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. ఫుల్ రన్‌లో సినిమా ఎలాంటి కలెక్షన్లు సాధిస్తుందో చూడాల్సి ఉంది.

**సినిమా చూసిన ఒక నెటిజన్ రివ్యూ షేర్ చేసి, తన అభిప్రాయం పంచుకున్నారు.**

కథ–ఒక దురాశపరుడైన ఓ యువకుడు, తన తాతకు చెందిన పాత భవనాన్ని అమ్మేయాలని చూస్తాడు. కానీ అది దెయ్యాల నివాసమని తెలుసుకుంటాడు. ఆ తర్వాత జరిగే సంఘటనలే ఈ సినిమా కథ. హారర్, ఫాంటసీ, యాక్షన్, కామెడీ అన్నీ కలిపి ఎంటర్‌టైన్ చేసేలా సినిమా సాగుతుంది.

**దర్శకత్వం:**

డైరెక్టర్ మారుతి కథను క్లియర్‌గా, ఎంటర్‌టైనింగ్‌గా తెరకెక్కించాడు. మాస్ సీన్స్‌తో పాటు భయపెట్టే సన్నివేశాలను బ్యాలెన్స్ చేస్తూ సినిమా మొత్తం ఆసక్తిగా నడిపించాడు.

**బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ & సాంగ్స్:**

బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు పెద్ద ప్లస్. ముఖ్యంగా హారర్, యాక్షన్ సీన్స్‌లో గూస్‌బంప్స్ వస్తాయి. పాటలు ఓకే అనిపిస్తాయి కానీ BGM సినిమాప్ సౌండ్ ను మరింత పెంచింది.

**నటీనటుల నటన:**

ప్రభాస్ రెండు షేడ్స్‌లో అదరగొట్టాడు. స్టైల్, స్వాగ్, స్క్రీన్ ప్రెజెన్స్ సూపర్. సంజయ్ దత్ పూర్తిగా సర్ప్రైజ్ ప్యాకేజ్. ప్రభాస్‌తో ఆయన ఫేస్ ఆఫ్ సీన్స్‌కి థియేటర్‌లో చప్పట్లు పడతాయి.

**ఫస్ట్ హాఫ్:**

ఫన్, ఫాస్ట్ పేస్, బాగా ఎంగేజ్ చేస్తుంది.

**సెకండ్ హాఫ్:**

పూర్తి మాస్ మోడ్. కొద్దిగా స్లో మోమెంట్స్ ఉన్నా ఫ్లో కొనసాగుతుంది.

**క్లైమాక్స్:**

చివరి 30 నిమిషాలు సినిమాకు ప్రాణం. ఎమోషన్, యాక్షన్, మాస్ ఎలివేషన్స్ అన్నీ కలిపి ప్రేక్షకులకు పండగే.

**మరో నెటిజన్ మూవీ రివ్యూ షేర్ చేస్తూ..**


**కథ & ప్రెజెంటేషన్:** సినిమా కథ ఐడియా బాగుంది. కొన్ని సన్నివేశాలు, ముఖ్యంగా ప్రీక్లైమాక్స్ బాగానే వర్క్ అయ్యాయి. కానీ ఎక్కువ భాగంలో పాత తరహా కమర్షియల్ ఎలిమెంట్స్ వల్ల ప్రేక్షకుల సహనాన్ని పరీక్షిస్తాయి.

**దర్శకత్వం & స్క్రీన్‌ప్లే:** మారుతి స్క్రీన్‌ప్లే స్పష్టత లేకుండా, చెల్లాచెదురుగా అనిపిస్తుంది. ఎడిటింగ్ కూడా సరిగ్గా కుదరకపోవడంతో కథ ఫ్లో బ్రేక్ అవుతుంది.

**నటీనటుల నటన:** చాలా రోజుల తర్వాత ప్రభాస్ ఎనర్జిటిక్ పాత్రలో కనిపించడం ప్లస్ పాయింట్. ఆయనే ఈ సినిమాకు పెద్ద బలం. మిగతా పాత్రలు పెద్దగా ఇంపాక్ట్ ఇవ్వలేకపోయాయి.


**టెక్నికల్ అంశాలు:** వీఎఫ్ఎక్స్ కొన్ని చోట్ల బాగున్నా, మరికొన్ని చోట్ల నిరాశపరుస్తాయి. థమన్ మ్యూజిక్ సినిమాను ముందుకు నడిపించే ప్రయత్నం చేసింది. మొత్తానికి కొత్త కాన్సెప్ట్‌ని స్టార్ హీరోతో చేయడం అభినందనీయమే. కానీ దాన్ని ఆకట్టుకునేలా చూపించడంలో దర్శకుడు విఫలమయ్యాడు. ఆశించిన ఎమోషనల్, ఎంటర్‌టైన్‌మెంట్ ఇంపాక్ట్ రాలేదు.

**ఓవరాల్ గా :** హారర్‌ఫాంటసీ కాన్సెప్ట్ ఆసక్తికరంగా ఉన్నా, సరైన స్క్రీన్‌ప్లే లేకపోవడం వల్ల సినిమా పూర్తిగా ఎంగేజ్ చేయలేకపోయింది అని తన ఫీలింగ్ వ్యక్త పరిచారు.



**ప్రకృతి పావని: టాలెంట్, బ్యూటీ & ఇన్‌స్టాగ్రామ్ చార్మ్ కంబైన్డ్**

# తెలివైన నిర్ణయం.. బయటపడ్డ రామ్!



సాధారణంగా దర్శక రచయితలు ఒక కథను రాసుకునేటప్పుడు అందులో ఫలానా హీరో హీరోయిన్లను ఊహించుకుంటూ ఆ పాత్రలు రాస్తారు. ఆ తర్వాత ఆయా హీరోల వద్దకు ఆ స్క్రిప్ట్ వెళ్తే నచ్చితే ఓకే చేస్తారు లేకపోతే రిజెక్ట్ చేస్తారు. ఓకే చేసిన సినిమా డిజాస్టర్ గా నిలిచిన సందర్భాలు ఉన్నాయి. మరి కొంతమంది ఆ పాత్రల నుండీ తప్పించుకున్నాక .. ఆ సినిమా హిట్ అయింది అంటే అయ్యో ఈ సినిమాని వదులుకున్నామే అని బాధపడితే.. ఇంకొంత మంది ఆ సినిమా డిజాస్టర్ అయితే మంచి పని అయింది అని ఊపిరి పీల్చుకుంటారు. ఇకపోతే ఇక్కడ హీరో రామ్ మాత్రం తెలివైన నిర్ణయం తీసుకొని విమర్శల నుంచి బయటపడ్డారు మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.

ప్రముఖ డైరెక్టర్ కిషోర్ తిరుమల తాజాగా రవితేజ తో భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే చిత్రానికి దర్శకత్వం వహించారు. జనవరి 13న ఈ సినిమా విడుదల కాబోతోంది. విడుదల తేదీ దగ్గరపడిన నేపథ్యంలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టిన ఈయన పలు విషయాలను చెబుతూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ క్రమంలోనే రఘువరన్ బీటెక్ సినిమా తెలుగులో రామ్ పోతినేని హీరోగా రీమేక్ చేయాలని భావించారని, అయితే చివరి నిమిషంలో నిర్మాతలు ఈ ప్రాజెక్టును వదిలేసి డబ్బింగ్ మొదలు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

రఘువరన్ బీటెక్ తెలుగు డబ్బింగ్ వెర్షన్ కు సంభాషణలు రాసిన దర్శకుడు కిషోర్ తిరుమల అసలు కథను తెలిపారు.కిషోర్ తిరుమల మాట్లాడుతూ..“ రఘువరన్ బీటెక్ చిత్రాన్ని మొదట తెలుగులో రీమేక్ చేయాలనుకున్నారు. అదే సమయంలో నేను శైలజా కి కూడా నాకు ఆమోదం లభించింది. అయితే నేను శైలజ చిత్రంతోనే నేను ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాను. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి విజయం అందుకుంది. అటు రఘువరన్ బీటెక్ సినిమా కూడా మంచి విజయం సాధించింది. తెలుగు ప్రేక్షకులు ధనుష్ ను హృదయపూర్వకంగా స్వాగతించారు. ఆయన వెంటనే స్టార్ గా మారడానికి వీలు కల్పించారు.అయితే దీనిని రామ్ రీమేక్ చేసి ఉంటే ఇంత విజయవంతం అయ్యేది కాదు. ఎందుకంటే ఒరిజినల్ కి రీమేక్ కి మధ్య స్పష్టమైన తేడాలు తలెత్తేవి. అదృష్టవశాత్తు రామ్ తెలివిగా ఈ సినిమా నుండీ వెనక్కి తగ్గి విమర్శల నుండి తప్పించుకున్నాడు అంటూ కిషోర్ తిరుమల చెప్పుకొచ్చారు ఇకపోతే ఆ తర్వాత కిషోర్ తిరుమల రామ్ తో ఉన్నది ఒకటే జిందగీ సినిమా చేశారు.



**మిషా నారంగ్ చిక్ బ్రౌన్ క్రాప్ టాప్‌తో అభిమానులను ఆశ్చర్యపరిచింది**